క్లుప్తంగా

17న తానునాయక్ విగ్రహం ఆవిష్కరణ


ఆహ్వానం అందజేస్తున్న నాయకులు

ఖమ్మంఅర్బన్: ఈ నెల17న ఖమ్మంనగరంలోని లకారం ట్యాంక్‌బండ్‌పై తాను నాయక్ విగ్రహం ఆవిష్కరణకు రావాలని కోరుతూ బంజారా సంఘం నాయకులు ఆహ్వానపత్రికలను పంపిణీ చేస్తున్నారు. సోమవారం బంజారా సీనియర్ నాయకుడు బానోత్‌సోమ్లా నాయక్‌కు కార్యక్రమంకు రావాలని కోరారు. ఆహ్వానాలు అందిస్తున్న వారిలో విగ్రహ కమిటీ జిల్లా నాయకులు జరుకుల భీముడు, బస్కీనాయక్, భిక్షపతి రాథోడ్, రాజు, బానోత్ కిషన్‌నాయక్, నాయక్ తదితరులు ఉన్నారు.

మోడల్ డిగ్రీ కాలేజీలో చేరాలి

నేలకొండపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కాలేజీలో విద్యార్థులు చేరి భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలని మాజీ సర్పంచ్, కాలేజీ అభివృద్ధి కమిటీ సభ్యులు మామిడి వెంకన్న సూచించారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే ఏకైక మోడల్ డిగ్రీ కాలేజీ ఇక్కడ ఉండగా, అనుభవం కలిగిన అధ్యాపకులు బోధిస్తున్నారని తెలిపారు.

'ప్రజాగర్జన' పోస్టర్లు ఆవిష్కరణ


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న కొత్తగూడెంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహిరంగ సభ పోస్టర్లను సోమవారం నగరంలోని 51వ డివిజన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు జ్వాలా నరసింహారావు మాట్లాడుతూ.. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శతకోటి సత్యనారాయణ, జ్వాలా శ్రీను, మాడుగుల వెంకటేశ్వర్లు, ఆవుల రాములు, జ్వాలా పుల్లయ్య, శీలం విజయ్, అల్లాడి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

రద్దయినా గ్రీవెన్స్‌కు బారులు


ఫిర్యాదులు స్వీకరిస్తున్న సిబ్బంది

ఖమ్మం సహకారనగర్: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల నేపథ్యాన కలెక్టరేట్‌లో సోమవారం జరగాల్సిన ప్రజావాణి(గ్రీవెన్స్ డే)ను రద్దు చేసినట్లు అధికారులు ప్రకటించారు. అయినా విషయం తెలియకపోవడంతో పలువురు కలెక్టరేట్‌కు వచ్చారు. దీంతో సిబ్బంది ఫిర్యాదులు స్వీకరించారు

నగరంలో సినిమాలు

వినోద	పరేషాన్
సాయిరాం	అహింస
ఆదిత్య	బిచ్చగాడు 2
శ్రీనివాస	మేమ్ ఫేమస్
సుందర్	చక్రవ్యూహం

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	38	బచ్చలికూర	2
వంకాయ	40		10
బెండకాయ	34	పాలకూర	3
పచ్చిమిర్చి	60		10
కాకర	56	చుక్కకూర	2
బీర	56		10
దొండ	38	తోటకూర	2
సొరకాయ	26		10
పొట్లకాయ	40	గోంగూర	2
చిక్కుడు	70		10
గోరుచిక్కుడు	50	మెంతికూర	5
క్యాబేజీ	18		20
క్యాలీఫ్లవర్	24	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		15
చామగడ్డ	44	పుదీన	1
క్యారెట్	50		15
క్యాప్సికం	86	-ఖమ్మం వ్యవసాయం	

దారి తప్పుతున్న దారేడు మట్టి

అనుమతి ఉందంటూ చెరువులో అడ్డగోలు తవ్వకాలు

- పొలాలకు తీసుకెళ్తున్నామంటూ ఇటుక బట్టీలకు తరలింపు
- వందలాది ట్రాక్టర్ల రాకపోకలతో గుల్లవుతున్న రోడ్లు


దారేడు చెరువులో మట్టి తవ్వకంతో ఏర్పడిన గుంతలు

రఘునాథపాలెం: మండలంలోని దారేడు చెరువు మట్టి తవ్వకాలు దారి తప్పుతోంది. అనుమతి ఉందని చెబుతూ రోజుకు వందల సంఖ్యలో ట్రాక్టర్లు, టిప్పర్లుతో చెరువులో మట్టిని అడ్డదిడ్డంగా తవ్వి తరలిస్తున్నారు. కోయచలక గ్రామ సమీపాన ఉన్న దారేడు చెరువులో కొంతకాలంగా మట్టిని కొందరు ఇటుక బట్టీలకు అక్రమంగా తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెరువు మట్టిని జలవనరుల శాఖ అధికారులు సమీపంలోని పంట పొలాలకు తరలించుకునేలా అనుమతి ఇస్తున్నారు. ఇక వ్యాపార అవసరాలకైతే క్యూబిక్ మీటర్‌కు చొప్పున డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో పలువురు రైతుల పేరుతో అనుమతి తీసుకుని వ్యాపార అవసరాలకు మట్టి తరలిస్తుండగా, మరికొందరు నామమాత్రంగా ఫీజు చెల్లించి లెక్కకు అందని రీతిలో రాత్రీపగలు తేడా లేకుండా తరలిస్తున్నారు. వ్యాపారులు వందల సంఖ్యలో ట్రాక్టర్లు ఏర్పాటు చేసి జేసీబీల ద్వారా తవ్వుతున్నారు. చెరువులో ఓ పద్ధతి లేకుండా తవ్వుతుండడంతో పెద్దపెద్ద గుంతలు ఏర్పడుతున్నాయి. దీంతో చెరువులో నీరు చేరాక ఎక్కడ గుంత ఉందో తెలియక ప్రమాదాలు జరిగే ఆస్కారముందని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

వాహనాల రాకపోకలతో రోడ్లు గుల్ల

దారేడు చెరువు నుండి గత కొన్ని రోజులుగా రాత్రీ పగలు తేడా లేకుండా మట్టి తవ్వకాలు చేసి తరలిస్తున్నారు. ఇలా వందలాది ట్రాక్టర్లు, టిప్పర్లు ఓవర్ లాడ్‌తో రాకపోకలు సాగిస్తుండడంతో రోడ్లు గుల్లవుతున్నాయని స్థానికులు, రైతులు వాపోతున్నారు. అలాగే, వాహనాలు తిరిగే సమయాన రోడ్లపై దుమ్ము లేచి ఇతర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇక గుంతలు పడిన రోడ్లపై పొలాలకు వెళ్లే రైతులు, కూలీలు, కామంచికల్‌కు రాకపోకలు సాగించే ప్రజలు నానా అవస్థ పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


ట్రాక్టర్‌లో తరలిస్తున్న మట్టి


ట్రాక్టర్లతో రాకపోకలతో దెబ్బతిన్న రహదారి

రోడ్లపై రాకపోకలకు ఇబ్బంది



మా వ్యవసాయ పొలాలకు వెళ్లే కామంచికల్ రోడ్డులో మట్టి తరలించే టిప్పర్లు, ట్రాక్టర్లు రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో దుమ్ము లేచి ఇళ్లలో పడటం సాధారణ మైంది. అలాగే, రోడ్లపై గుంతలు తేలాయి. అనుమతి లేకుండా తవ్వకాలు సాగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి.

– యండపల్లి నర్సయ్య, రైతు, రేగులచలక

అనుమతులు అతిక్రమిస్తే చర్యలు



రైతుల పొలాలకు తరలించడానికి, వ్యాపారుల అవసరాలకు నగదు చెల్లిస్తే మట్టి తరలింపునకు అనుమతి ఇస్తున్నాం. అనుమతులకు మించి ఎవరైనా తవ్వకాలు చేసి, తరలించినట్లు తేలితే కఠినచర్యలు తీసుకుంటాం. దారేడు చెరువులో తవ్వకాలపై విచారణ చేపడుతాం.

– శంకర్‌నాయక్, సీఈ, జలవనరుల శాఖ

ప్రభుత్వానికి కనువిప్పు కలిగే వరకు ఉద్యమం


నేలకొండపల్లి: పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభిస్తున్న నాగేశ్వరరావు, నాయకులు


తిరుమలాయపాలెం: దమ్మాయిగూడెంలో పోస్టుకార్డులతో రైతులు, నాయకులు

నేలకొండపల్లి: ఎన్నికల హామీ మేరకు ప్రకటించిన రైతుల రుణాలు మాఫీ చేయలేని ఈ ప్రభుత్వానికి కనువిప్పు కలిగే వరకు ఉద్యమిస్తామని టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. రుణ మాఫీ చేయాలనే డిమాండ్‌తో చేపట్టిన పోస్టు కార్డు ఉద్యమాన్ని సోమవారం ఆయన మండలంలోని నాచేపల్లిలో ప్రారంభించి మాట్లాడారు. రైతుల రుణాలు మాఫీ చేయకపోగా, ధాన్యం, మొక్కజొన్నల కొనుగోళ్లు, డబ్బు చెల్లింపులో ఆలస్యం చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు జరపడం గర్హనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చలకూరి నాగరాజు, సూరేపల్లి రవి, యాతాకుల శ్రీనాథ్, సంజీవరావు, కోటేశ్వరరావు, రమేష్, లింగయ్య, యడవల్లి నాగరాజు, వెంకటేష్, వీరబాబు, వినయ్, తిరపయ్య, మారయ్య, మోహన్, సంతోష్, కృష్ణ పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ నేటికి నెరవేర్చలేదని ఆరోపిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలంలోని దమ్మాయిగూడెంలో పోస్టు కార్డుల ఉద్యమం నిర్వహించారు. రైతులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కి పోస్టు కార్డులు రాసి తపాలా కార్యాలయంలో డబ్బాలో వేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నం రాజశేఖర్, వేముల ఉపేందర్, రమేష్, భరత్, కోటయ్య, బత్తుల రమేష్, మోహన్, నాగుల్‌మీరా, ఉదయ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.


ఎస్‌బీఐటీలో శిక్షణ ప్రారంభం



మాట్లాడుతున్న ఎస్‌బీఐటీ చైర్మన్ కృష్ణ

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో కాగ్నిజెంట్ ఆధ్వర్యంలో సేల్స్ ఫోర్స్, మైక్రోసాఫ్ట్ అజూర్‌లపై 15 రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ సోమవారం ప్రారంభమైనట్లు కళాశాల చైర్మన్ జి.కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని శిక్షణనివ్వటం జరుగుతుందన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.ధాత్రి మాట్లాడుతూ అమ్మాయిలు ఏ రంగంలో తీసిపోరని నిరూపించేందుకు ఇలాంటి శిక్షణలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీటీ స్టేట్ హెడ్ గోపాల్, రీజినల్ కో ఆర్డినేటర్ గౌస్‌పాషా, కళాశాల అకాడమిక్ డైరెక్టర్లు శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, సుభాష్‌చందర్, రవీంద్రబాబు, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్వార్థం కోసమే పార్టీని వీడారు..


సమావేశంలో పాల్గొన్న నాయకులు

కామేపల్లి(కారేపల్లి): స్వార్థం కోసం పది మంది వరకు బీఆర్‌ఎస్‌ను వీడగా.. 200 కుటుంబాలు వీడాయని చెప్పుకోవడం సిగ్గుచేటని పార్టీ మండలాధ్యక్షుడు ధనియాకుల హన్మంతరావు తెలిపారు. మండలంలోని పండితాపురంలో సోమవారం ఆయన మాట్లాడుతూ కొందరు పార్టీని వీడినంత మాత్రాన నష్టమేమీ ఉండదన్నారు. ఉప సర్పంచ్ కొమ్మినేని శ్రీనివాసరావు, మూడ్ కృష్ణప్రసాద్, దండగల దేవేందర్, ఎర్రగడ్డ రామచంద్రయ్య, దొడ్ల మల్లేష్, చల్లా హరి, నాగేంద్రబాబు, సాంబయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సామాజికవేత్తకు సన్మానం

ఖమ్మంగాంధీచౌక్: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జిల్లా కోర్టులో ప్రముఖ సామాజిక వేత్త, పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ కడవెండి వేణుగోపాల్‌ను జిల్లా జడ్జి బీయస్ జగ్జీవన్ కుమార్ సత్కరించారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. అడిషనల్ జడ్జి కె ఉమాదేవి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి అబ్దుల్ జావిద్ పాషా, న్యాయమూర్తులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.


డాక్టర్ వేణుగోపాల్‌ను సన్మానిస్తున్న జిల్లా జడ్జి

కలెక్టరేట్‌లో పార్కింగ్ షెడ్


పనుల్లో నిమగ్నమైన కార్మికులు

ఖమ్మం సహకారనగర్: సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(ఐడీఓసీ – కలెక్టరేట్)లో వాహనాల పార్కింగ్ షెడ్ నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. సోలార్ ప్యానళ్లతో కూడిన ఈ షెడ్డు నిర్మాణానికి మంగళవారం మంత్రి పువ్వాడ శంకుస్థాపన చేయనున్నారు. ఈమేరకు కార్మికులు పనులు మొదలుపెట్టారు. కాగా, షెడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద పోలీస్ ఔట్‌పోస్టును సైతం మంత్రి ప్రారంభించే అవకాశం ఉంది.

తెలంగాణలో విద్యుత్ వెలుగులు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి

కూసుమంచి: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుతోనే రాష్ట్రంలో చిమ్మచీకట్లు తొలగి విద్యుత్ కాంతులు నిండాయని ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని పాలేరులోని బీవీరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో విద్యుత్ విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో వ్యవసాయానికి, గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగుతుందన్నారు. తొమ్మిదేళ్లలో విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని, ఇది ప్రభుత్వ విజయమన్నారు. అనంతరం విద్యుత్ అధికారులు బతుకమ్మ ఆడారు. ఎమ్మెల్యేను విద్యుత్ శాఖ తరపున సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ నాగేశ్వరరావు, కూసుమంచి, ఏదులాపురం ఏడీఈలు కోక్యానాయక్, రామకృష్ణ, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గంగమ్మతల్లి ఉత్సవాల్లో ఎమ్మెల్యే

తిరుమలాయపాలెం: మండలంలోని రఘునాథపాలెం గ్రామంలో సోమవారం నిర్వహించిన గంగమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. వంచర్ల సత్యనారాయణరెడ్డి, శ్రీధర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తక్కెళ్లపల్లి నరేందర్‌రావు పాల్గొన్నారు.

పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలి


అధికారులతో మాట్లాడుతున్న సీఈజీ అప్పారావు

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు పాఠశాలలో చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమాలను జెడ్పీ సీఈఓ అప్పారావు, ఆర్‌అండ్‌బీ ఈఈ శ్యాంప్రసాద్ సోమవారం పరిశీలించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 20 నిర్వహించనున్న తెలంగాణ విద్యాదినోత్సవం నాటికి పాఠశాలలో పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డీఈ చంద్రశేఖర్, ఏఈ శ్రీకాంత్, ఎంపీడీఓ జయరాం, ఎంపీఓ రాజేశ్వరి, సర్పంచ్ నామా ప్రసాద్ ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు, విద్యా కమిటీ చైర్మన్ పరికపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాల్లో మరింత వేగం పెంచండి


పార్క్‌లో పరిశీలిస్తున్న కమిషనర్ ఆదర్శ్ సురభి

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని పలు ప్రాంతాల్లో చేపట్టిన పార్కులు, క్రీడా ప్రాంగణాల్లో పనులను త్వరగా పూర్తిచేయాలని కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. నగరంలోని 23వ డివిజన్ పాకబండ పార్క్‌ను సందర్శించిన కమిషనర్ పనులపై ఆరా తీసి సూచనలు చేశారు. ఎస్‌బీఐటీ వద్ద ఫుట్‌బాల్ కోర్టు నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. డీఈ నవ్యజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలి


మాట్లాడుతున్న బొంతు రాంబాబు

ఖమ్మం మామిళ్లగూడెం: దేశ ప్రజాస్వామ్య రక్షణకు విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ నాయకులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతురాంబాబు కోరారు. ఖమ్మం సుందరయ్యభవన్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 'విద్యార్థులు–రాజకీయాలు' అనే అంశంపై సోమవారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత రాజకీయాలు మలినమయ్యాయని, రాజకీయ అవినీతి పెరిగిందని, ప్రజా సమస్యలు మరిచి దోపిడీకి పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం 'కులం శాస్త్రీయ' అవగాహన అనే అంశంపై ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు బోధించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్, శ్రీకాంత్ వర్మ, సహాయ కార్యదర్శి వీరభద్రం, జిల్లా అధ్యక్షుడు టి.ప్రవీణ్, సాయి, సైదా, పర్వీన్, శైలజా, ప్రశాంత్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం..

నేలకొండపల్లి: విద్యతోనే అభివృద్ధి సాధ్యమని భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పొలడుగు పూర్ణచందర్‌ప్రసాద్ పిలుపునిచ్చారు. మండలంలోని పదో తరగతి, ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు సొసైటీ అందించేందుకు ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి యలమద్ది లెనిన్, కోశాధికారి తెల్లగొర్ల లింగస్వామి, గెల్లా జగన్‌మోహన్‌రావు, వల్లంచెట్ల భాస్కర్‌రావు, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, వెంకటరమణ గుప్తా, భాస్కర్‌రెడ్డి, లక్ష్మయ్య, తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి


ఖమ్మం అర్బన్: పర్యావరణ దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు, అటవీ ఉద్యోగులు

తిరుమలాయపాలెం: ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ రక్షించాలని ఫారెస్టు డిప్యూటీ రేంజర్ పి.సురేష్‌కుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు మండలంలోని మేడిదపల్లిలో అటవీశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి ప్లాస్టిక్ నివారణగురించి అవగాహన కల్పించారు. నర్సరీ నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన వాచ్‌మెన్ భాగ్యలక్ష్మికి నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ హరికృష్ణ సర్పంచ్ బండ్ల విజయసురేష్, ఉపసర్పంచ్ ఉపేందర్‌రెడ్డి, ఎంపీటీసీ ఎర్ర పుష్పలత పంచాయతీ కార్యదర్శి సాలె ఉపేందర్, రావుల వెంకట్రామిరెడ్డి, నంద్యాల శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం అర్బన్: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు నగరంలోని వెలుగుమట్ల అర్బన్ పార్క్‌ను పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సందర్శించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల వృక్షశాస్త్రం, ఇకో క్లబ్‌లు జిల్లా అటవీశాఖ, గ్రీన్ వే ఆర్గనైజేషన్ సంయుక్తం పార్క్‌ను సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ పలు సూచనలు చేశారు. ఎఫ్‌డీఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

నేలకొండపల్లి: మొక్కలు నాటటం ప్రతీ ఒక్కరి బాధ్యత అని ఎంపీడీఓ కె.జమలారెడ్డి అన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటారు. పంచాయతీ కార్యాలయం లో జ్యూట్ బ్యాగులు పంపిణీ చేశారు. ఇరిగేషన్ డీఈఈ మన్మథరావు, మండల పంచాయతీ అధికారి సిహెచ్.శివ, ఈజీఎస్ ఏపీఓ సునీత, సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, మార్కెట్ డైరెక్టర్ లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి దేవేందర్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం తగ్గిస్తే పర్యావరణానికి మేలు

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తే పర్యావరణానికి మేలు చేసినట్లవుతుందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. వైస్ ప్రిన్సిపాల్ ఎస్.మాధవరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్.ఎం.రఫీ, అధ్యాపకులు శ్రీనివాస్, వీ.వీ.జానకి రామారావు, ఆర్.కోటమ్మ, డాక్టర్ వెంకటరాజం, కె.శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్ఆర్‌అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించినట్లు వైస్ ప్రిన్సిపాల్ జీవన్‌కుమార్ తెలిపారు. పర్యావరణం పరిరక్షించడంలో ప్రతిఒక్కరూ ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మాదాల సుబ్రమణ్యం, శాంతికుమార్, వై.మహేశ్, బి.శ్రీనివాస్, యం.బాలకృష్ణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


తిరుమలాయపాలెం: మొక్క నాటుతున్న అటవీశాఖ అధికారులు


ఖమ్మం సహకారనగర్: మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపాల్ జీవన్‌కుమార్


నేలకొండపల్లి: మొక్క నాటుతున్న ఎంపీడీఓ జమలారెడ్డి, నాయకులు